e-Book
తెలుగు మీడియం

తెలంగాణ

ఈనాడు ప్రతిభ

pratibha.eenadu.net / eenadupratibha.net

2022-23

పదో తరగతి



సాంఘిక శాస్త్రం

మోడల్ పేపర్లు

పూర్తి జవాబులతో..

ఫైనల్ పరీక్షల ప్రత్యేకం

ప్రతిపాఠం పూర్తిగా చదువు!

సాంఘిక శాస్త్రంలో సమకాలీన అంశాలకు సంబంధించిన అన్ని విషయాలు నేర్చుకోవాలి. ప్రపంచ యుద్ధాలు, స్వాతంత్రోద్యమం గురించి తెలుసుకోవాలి. భౌగోళి కాంశాల ఆధారంగా పటాలను సాధన చేయాలి. ప్రతి పాఠాన్ని పూర్తిగా చదివితే అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవచ్చు.

ప్రశ్నపత్రం నమూనా

పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో సాంఘిక శాస్త్రం పేపర్‌ను 80 మార్కులకు నిర్వహిస్తారు. పార్ట్ – A 60 మార్కులు. పార్ట్ – B 20 మార్కులకు ఉంటుంది. పార్ట్ – A లో మూడు సెక్షన్‌లు ఉంటాయి. సెక్షన్ – I లో 2 మార్కుల ప్రశ్నలు ఆరు ఉంటాయి. అన్నింటికీ సమాధానాలు రాయాలి. సెక్షన్ – II లో 4 మార్కుల ప్రశ్నలు ఆరు ఉంటాయి. అన్నింటికీ సమాధానాలు రాయాలి. సెక్షన్ – III లో 6 మార్కుల ప్రశ్నలు ఆరు ఉంటాయి. ఏవైనా నాలుగింటికి సమాధానాలు రాయాలి. పార్ట్ – B లో 20 బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

సిలబస్ విశ్లేషణ

1. భారతదేశం: భౌగోళిక స్వరూపాలు

హిమాలయాల్లో విస్తరించిన కొన్ని వేసవి విడిది ప్రాంతాలకు ఉదాహరణలు; శివాలిక్ శ్రేణి, పూర్వాంచల్‌ను వివిధ ప్రాంతాల్లో పిలిచే పేర్లు, భారత ఆర్థికాభివృద్ధిలో మైదానాల పాత్ర, భారత వ్యవసాయ రంగం హిమలయాలపై ఆధారపడి ఉందా; తూర్పు తీర మైదానాలు, పశ్చిమ తీరమైదానాల మధ్య పోలికలు, తేడాలు ముఖ్యమైనవి.

2. అభివృద్ధి భావనలు

అభివృద్ధి, జాతీయదాయం, తలసరి ఆదాయం అంటే ఏమిటి; కుడంకుళంలో ప్రజలు ఎందుకు అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటును వ్యతిరేకించారు, ప్రజా సదుపాయాలు అని వేటిని అంటారు, వీటిని కల్పించాల్సిన బాధ్యత ఎవరిది; స్త్రీలు విద్యావంతులైతే కలిగే ప్రయోజనాలు, UNDP మానవాభివృద్ధి నివేదికను ప్రతి సంవత్సరం ఎందుకు రూపొందిస్తుంది లాంటి ప్రశ్నలు చదవాలి.

3. ఉత్పత్తి - ఉపాధి

ఆర్థిక వ్యవస్థను ఎన్ని రంగాలుగా విభజించారు, స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా తగ్గి సేవారంగం వాటా పెరగడానికి గల కారణాలు, వ్యవస్థీకృత రంగంలో ఉపాధి పొందిన వారికి లభించే సౌకర్యాలు, అవ్యవస్థీకృత రంగ కార్మికుల సమస్యలు, పరిష్కార మార్గాలు లాంటి ప్రశ్నలు చదవాలి.

4. భారతదేశ శీతోష్ణస్థితి

శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు, నైరుతి రుతుపవనాలు భారత వ్యవసాయాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయి, లూ పవనాలు, భూగోళం వేడెక్కడంలో మానవుడి పాత్ర లాంటి ప్రశ్నలు వస్తాయి.

5. భారతదేశ నదులు, నీటి వనరులు

ద్వీపకల్ప నదులను జీవనదులు అని ఎందుకు పిలవరు, హిమాలయ నదీ వ్యవస్థ, వాటర్‌షెడ్ భావనను వివరించడం; తుంగభద్ర నదీ జలాలు కలుషితం కావడానికి కారణం, హివారే బజారులో చేపట్టిన నీటి సంరక్షణ చర్యలు లాంటి ప్రశ్నలు అడుగుతారు.

6. జనాభా

జనగణన అంటే ఏమిటి, ఎన్ని సంవత్సరాలకు ఒకసారి జనగణన నిర్వహిస్తారు, లింగనిష్పత్తి, దేశంలో ఆడ శిశు మరణాలు అధికంగా ఉండటానికి కారణాలు, జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు, దక్షిణ భారతంతో పోలిస్తే ఉత్తర భారతంలో జనసాంద్రత అధికంగా ఉండటానికి గల కారణాలు, జనాభా పెరుగుదల వల్ల ఎదురయ్యే సమస్యలు ముఖ్యమైనవి.

7. నివాస ప్రాంతాలు - వలసలు

మహానగరాలు, పట్టణీకరణ వల్ల ఏర్పడే సమస్యలు, విమానాశ్రయ నగరాలు అభివృద్ధి కేంద్రాలుగా ఎందుకు మారుతున్నాయి, వలసలకు సంబంధించిన ప్రశ్నలపై దృష్టి సారించాలి.

8. రాంపురం: గ్రామ ఆర్థిక వ్యవస్థ

బహుళ పంటల సాగు, చిన్న రైతులు ఎదుర్కొనే సమస్యలు; భౌతిక, నిర్వహణ పెట్టుబడి గురించి తెలుసుకోవాలి.

9. ప్రపంచీకరణ

అరబ్ వసంతం, బహుళజాతి కంపెనీలు ఎలాంటి ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తాయి, విదేశీ పెట్టుబడుల పట్ల ప్రభుత్వాలు ఎందుకు ఆసక్తి చూపుతాయి. భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావం లాంటి అంశాలు నేర్చుకోవాలి.

10. ఆహార భద్రత

చిరుధాన్యాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, వ్యవసాయ వైవిధ్యీకరణ, కనీస మద్దతు ధర, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రయోజనాలు, లోపాలు; ఆహార భద్రత చట్టం అమలుకు సుప్రీం కోర్టు ఇచ్చిన సూచనలు లాంటి ప్రశ్నలు చదవాలి.

11. సుస్థిర అభివృద్ధి - సమానత

సుస్థిర అభివృద్ధి, జీవించే హక్కు అంటే ఏమిటి, సర్దార్ సరోవర్ ఉద్యమం విజయవంతం కాకపోయినా ప్రజల ఆలోచన విధానంలో ఎలాంటి మార్పులకు కారణమైంది, చిప్కో ఉద్యమ ప్రాముఖ్యత, సేంద్రియ వ్యవసాయం వల్ల పర్యావరణానికి కలిగే ప్రయోజనం లాంటి అంశాలపై విద్యార్థులు దృష్టి సారించాలి.

12. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం (1914 - 1945)

సామ్రాజ్య వాదం, దీని పట్ల భారత అభిప్రాయం; రష్యా చరిత్రలో మార్చి విప్లవం ప్రాముఖ్యత, ఆర్థిక మాంద్యం జర్మనీపై చూపిన ప్రభావం, రెండో ప్రపంచ యుద్ధం ఆపడంలో నానాజాతి సమితి వైఫల్యం చెందడం, ప్రపంచ యుద్ధాల తదుపరి పరిణామాలు లాంటి అంశాలు చదవాలి.

13. వలస పాలిత ప్రాంతాల్లో జాతి విముక్తి ఉద్యమాలు

సన్-యెట్-సెన్‌ని ఆధునిక చైనా నిర్మాతగా ఎందుకు పరిగణిస్తారు, 'మే' నాలుగు ఉద్యమం, ఖండాతర ఆఫ్రికా వాదం, నైజీరియాలో చమురును అధికంగా వెలికితీయడం వల్ల కలిగిన సమస్యలు, చైనాలో కమ్యూనిస్టు పార్టీ అనుసరించిన భూసంస్కరణలు లాంటివి ప్రధానమైనవి.

14. భారత జాతీయోద్యమం - దేశ విభజన, స్వాతంత్ర్యం (1939 - 1947)

1939లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎందుకు రాజీనామా చేశాయి, హిందూ మహాసభ ఏర్పాటు ఉద్దేశం, క్విట్ ఇండియా ఉద్యమ తీరుతెన్నులు, తెలంగాణలో వచ్చిన రైతు ఉద్యమ డిమాండ్లు, దేశ విభజన సమయంలో ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితులు, సంస్థానాల విలీనంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర లాంటి ప్రశ్నలు చదవాలి.

15. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

రాజ్యాంగ సభకు జరిగిన ఎన్నికలను ఎందుకు పరోక్ష పద్ధతిలో నిర్వహించారు; అధ్యక్ష, పార్లమెంటరీ తరహా ప్రభుత్వాల మధ్య తేడాలు, భారతదేశం ఎందుకు ఏక పౌరసత్వాన్ని అనుసరిస్తుంది, భారత రాజ్యాంగ విధానం రిజర్వేషన్ల విధానాన్ని ఎందుకు ప్రవేశపెట్టింది తదితర ప్రశ్నలు ముఖ్యమైనవి.

16. భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ

ఎన్నికల కమిషన్ విధులు; సాధారణ, మధ్యంతర ఎన్నికలను నిర్వచించండి, రిటర్నింగ్ అధికారి విధులు, మన దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో లోపాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళిలోని అంశాలపై దృష్టి పెట్టాలి.

17. స్వతంత్ర భారతదేశం (మొదటి 30 సంవత్సరాలు 1947 - 1977)

రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలు, భారతదేశంలో జరిగిన భూసంస్కరణల విధానం, లాల్ బహదూర్ శాస్త్రి పాలనా కాలంలో జరిగిన పరిణామాలు, అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు సంబంధించిన అంశాలు నేర్చుకోవాలి.

18. రాజకీయ ధోరణుల ఆవిర్భావం: 1977 - 2000

రాష్ట్రపతి పాలన ఏయే సందర్భాల్లో విధిస్తారు, అస్సాం ప్రజల అసంతృప్తికి కారణాలు, అకాలీదళ్ తీర్మానంలోని అంశాలు, షాబానో కేసు, నేటి సంకీర్ణ ప్రభుత్వాలు అయిదేళ్ల పాలనను పూర్తి చేసుకోవడానికి కారణాలు, ఆపరేషన్ బర్గా విజయవంతం, సరళీకృత ఆర్థిక విధానం లాంటి ప్రశ్నలు చదవాలి.

19. ప్రపంచ యుద్ధాల తర్వాత ప్రపంచం, భారతదేశం

అమెరికా, యూఎస్ఎస్ఆర్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి కారణాలు, సైనిక ఒప్పందాల వల్ల అగ్రరాజ్యాలు ఎలా లాభపడ్డాయి; పశ్చిమాసియాలో ఘర్షణలు, భారత్ - చైనా మధ్య సంబంధాలు దెబ్బతినడానికి కారణాలు, భారత్ - పాకిస్థాన్ మధ్య శాంతి నెలకొనాలి అంటే చేపట్టాల్సిన చర్యలు లాంటి అంశాలు ముఖ్యమైనవి.

20. సమకాలీన సామాజిక ఉద్యమాలు

అమెరికాలో నల్ల జాతీయుల పోరాటం, వియత్నాం లాంటి చిన్న దేశం అమెరికాను బలంగా ఎదుర్కోవడానికి కారణాలు; భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో బాధితుల డిమాండ్లు, నర్మదా బచావో ఆందోళన, బహుళార్థక సాధక ప్రాజెక్టుల వల్ల లాభాలు, నష్టాలు; మైరా పైబీ ఉద్యమ లక్ష్యం ప్రశ్నలు నేర్చుకోవాలి.

21. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం

పెద్ద మనుషుల ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరు ప్రాంతాల నాయకులు, 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల భాగస్వామ్యం, తెలంగాణ ప్రజల్లో అసంతృప్తికి కారణాలు, రాష్ట్ర ఏర్పాటులో కె.చంద్రశేఖర్ రావు పాత్ర, తెలంగాణ ఉద్యమ సమయంలో నిర్వహించిన వివిధ నిరసన రూపాలు, తెలంగాణలో రైతు ఆత్మహత్యలకు కారణాలు, ధూంధాం లాంటివి చదవాలి.

విద్యార్థులకు సూచనలు

★ సాంఘికశాస్త్రం పరీక్షలో తెలంగాణ, భారతదేశ పటాలను గీయమని, భౌగోళిక అంశాలు, నదులు, నగరాలు గుర్తించమని, ప్రపంచ పటంలో దేశాల రాజధానులు, సముద్రాలను గుర్తించమని అడుగుతారు.

★ బార్‌గ్రాఫ్‌లు, పైచార్టులు లాంటి వాటిపై ప్రశ్నలు వస్తాయి. వాటిని విశ్లేషించమని, అభిప్రాయాలను తెలపమని, వ్యాఖ్యానించమని అడుగుతారు.

TENTH CLASS MODEL PAPER (TS)

SUMMATIVE ASSESSMENT - 2 (2022 - 23)

SOCIAL STUDIES (Telugu Version)

Time: 3 Hrs. **PART - A and B** **Max.Marks: 80**

సూచనలు: 1) ప్రశ్నలను బాగా చదివి అర్థం చేసుకుని జవాబులు రాయాలి.

2) పార్ట్ – A లోని ప్రశ్నలకు సమాధానాలను మీకిచ్చిన జవాబు పత్రంలో రాయాలి.

3) ఇచ్చిన పటాన్ని పార్ట్ - A జవాబు పత్రానికి జతచేయండి.

4) పార్ట్ - B ని పార్ట్ – A జవాబు పత్రానికి జతచేయండి.

5) పార్ట్ -A లో I, II, III అనే మూడు విభాగాలు ఉంటాయి.

6) ప్రతి విభాగంలో ఇచ్చిన సూచనలను అనుసరించి సమాధానాలను స్పష్టంగా రాయండి.

సమయం: 2.30 గంటలు **పార్ట్ - A** మార్కులు: 60

విభాగం - I

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $6 \times 2 = 12$

ii) ప్రతి ప్రశ్నకు 3 – 4 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

1. భూగర్భ జలాల తగ్గుదలకు మానవుడు ఎలా కారణమో తెలపండి.
2. హిట్లర్ అద్భుతమైన వక్త అని మీరు ఎలా చెప్పగలరు?
3. శాంతి ప్రాముఖ్యతను తెలుపుతూ యుద్ధాల నివారణ కోసం ఏవైనా రెండు నినాదాలు రాయండి.
4. ప్రపంచీకరణ వల్ల సహజంగా ప్రభావితమై బలి అవుతున్నవారు ఎవరో తెలపండి.
5. అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో ప్రజలు ఎదుర్కొనే రెండు సమస్యలు తెలపండి.
6. పట్టికను గమనించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

రంగం	వాటా (మొత్తంలో శాతం)	
	ఉపాధి	స్థూల దేశీయోత్పత్తి
వ్యవస్థీకృత	8	50
అవ్యవస్థీకృత	92	50
మొత్తం	100	100

ఎ) భారతదేశంలో అధిక మందికి ఉపాధి కల్పిస్తున్న రంగం?

బి) సాధారణంగా ప్రజలు వ్యవస్థీకృత రంగాన్ని ఎందుకు ఇష్టపడతారు?

www.eenadupratibha.net

విభాగం - II

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $6 \times 4 = 24$

ii) ప్రతి ప్రశ్నకు 5 – 6 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

7. పేరాను చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి.

"పట్టణీకరణ పెరగడంలోని ఒక సమస్య భూమిలో కలిసిపోని లేదా కుళ్లిపోవడానికి ఎక్కువ సమయం పట్టే పదార్థాల వినియోగం పెరగడం. దీని వల్ల ఎంతో చెత్తను తొలగించాల్సి ఉంటుంది. ఈ చెత్తను ఎక్కడ వెయ్యాలి? పట్టణ ప్రాంతాలు విస్తరిస్తూ ఉండటంతో వీటిని చెత్త శుద్ధి కర్మాగారాలకు తీసుకువెళ్తున్నారు లేదా గ్రామీణ ప్రాంతాల్లో పడేస్తున్నారు".

8. అస్సాం ప్రజల అసంతృప్తికి గల కారణాలు ఏమిటి?

9. ప్రపంచ శాంతి స్థాపనలో ఐక్యరాజ్య సమితి పాత్రను వివరించండి.

10. మానవుల జీవన విధానం పర్యావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుపుతూ పర్యావరణ రక్షణకు కొన్ని సూచనలు చేయండి.

11. కింది పట్టికను పరిశీలించి విశ్లేషించండి.

భారతదేశంలో కొన్ని కీలక ఖనిజాలు తవ్వడంలో వృద్ధి (వేల టన్నుల్లో)		
ఖనిజం	1997 - 98	2010
బాక్సైట్	6,108	18,000
బొగ్గు	2,97,000	3,37,000
ఇనుప ఖనిజం	75,723	60,000
క్రోమైట్	1,515	3,800

12. ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) అలస్కా 2) మధ్యధరా సముద్రం 3) మడగాస్కర్ 4) ఈ దేశ చక్రవర్తులను జార్ అంటారు

విభాగం - III

సూచనలు: i) ఏవైనా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $4 \times 6 = 24$

ii) ప్రతి ప్రశ్నకు 8 – 10 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 6 మార్కులు.

13. జనాభా పెరుగుదల వల్ల ప్రభుత్వాలు ఎదుర్కొనే ఇబ్బందులను మీ సొంత మాటల్లో వివరించండి.

14. తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేయడానికి గల కారణాలు ఏమిటి?

15. కింది పేరాను చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి.

"దేశంలో అభివృద్ధిపై దృష్టి పెట్టినప్పటికీ అది నిజమైన లబ్ధిదారులకు చేరడం లేదని రాజీవ్‌గాంధీ గుర్తించారు. ప్రఖ్యాతి గాంచిన ఒక ఉపన్యాసంలో పేదల కోసం ఖర్చు పెడుతున్న ప్రతి రూపాయిలో 15 పైసలు కూడా వారిని చేరడం లేదని రాజీవ్‌గాంధీ అన్నారు".

16. భారతదేశ అభివృద్ధిలో హిమాలయాల పాత్ర ఉందని ఎలా నిరూపించగలరో తెలపండి.

www.eenadupratibha.net

17. కింది పట్టికను పరిశీలించి, విశ్లేషించండి.

అమెరికా, రష్యా అణ్వాయుధ నిల్వలు		
సంవత్సరం	అమెరికా	రష్యా
1965	33,000	10,000
1975	25,000	32,000
1985	24,000	45,000
1995	12,000	25,000
2005	11,000	16,000

18. భారతదేశ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) ఆరావళి పర్వతాలు 2) సట్లెజ్ నది 3) ఉత్కళ్ తీరం

4) చెన్నై 5) నీలగిరి పర్వతాలు 6) ఎవరెస్ట్ శిఖరం

సమయం: 30 నిమిషాలు **పార్ట్ – B** మార్కులు: 20

సూచనలు:

1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2) ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానం ఎన్నుకుని దాన్ని సూచించే అక్షరాన్ని **(A/B/C/D)** బ్రాకెట్లలో **(Capital Letter)** రాయండి.

3) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

4) సమాధానాలు ప్రశ్నపత్రంలో రాయండి.

5) దిద్దిన, కొట్టివేసి రాసిన లేదా చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. **$20 \times 1 = 20$**

1. ప్రపంచీకరణ ప్రభావం ఎవరిపై ఉంది? ( )

A) గిరిజనులు B) కార్మికులు C) చిరు వ్యాపారులు D) పై వారందరూ

2. పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం తెలంగాణలో భూముల అమ్మకం, కొనగోలును నియంత్రణ చేసేది? ( )

A) ప్రణాళికా సంఘం B) గవర్నర్ C) ప్రాంతీయ మండలి D) ముఖ్యమంత్రి

3. అమెరికా, రష్యా మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ఎంతకాలం కొనసాగింది? ( )

A) 45 సంవత్సరాలు B) 46 సంవత్సరాలు C) 42 సంవత్సరాలు D) 40 సంవత్సరాలు

4. కాలుష్య నివారణ కోసం CNG వాహనాలు నడుపుతున్న నగరం ( )

A) కోల్‌కతా B) పుణె C) ముంబయి D) దిల్లీ

5. నర్మదా బచావో ఆందోళన్‌కు నాయకత్వం వహించినవారు? ( )

A) సుందర్‌లాల్ బహుగుణ, రేచల్ కార్సన్

B) బావా మహలియా, అన్నా హజారే

C) మేధాపాట్కర్, ఇరోంచాను షర్మిల

D) మేధాపాట్కర్, బావా మహలియా

www.eenadupratibha.net

6. పారిశ్రామికీకరణ వల్ల సమస్య కానిది? ( )

A) మురికివాడలు పెరగడం B) దిగుమతులు తగ్గడం

C) ఉపాధి కోల్పోవడం D) ప్రభుత్వానికి ఆదాయం పెరగడం

7. ప్రస్తుత భారత 50వ ప్రధాన న్యాయమూర్తి ఎవరు? ( )

A) డి.వై.చంద్రచూడ్ B) వై.వి.చంద్రచూడ్

C) ఆర్.కె.చంద్రచూడ్ D) ఎస్.జి.చంద్రచూడ్

8. ప్రస్తుత భారత ఉపరాష్ట్రపతి ఎవరు? ( )

A) వెంకయ్య నాయుడు B) జగదీశ్ ధన్‌కడ్

C) రామ్‌నాథ్ కోవింద్ D) ఓం బిర్లా

9. జనసాంద్రత కింది ఏ ప్రాంతంలో అధికంగా ఉంటుంది? ( )

A) కొండ ప్రాంతాలు B) ఎడారులు

C) మైదానాలు D) అటవీ ప్రాంతాలు

10. ఒక ప్రాంతంలో జనాభా పెరుగుదలకు కారణం కానిది? ( )

A) జననం B) మరణాలు C) వలసలు D) ఏదీకాదు

11. గ్రామీణ ప్రాంత ప్రజలు తక్కువ కాలరీల ఆహారం పొందడానికి కారణం? ( )

A) పేదరికం B) అల్ప ఉపాధి C) నిరుద్యోగం D) పైవన్నీ

12. కిందివాటిని జతపరచండి. ( )

i) టాటామోటర్స్ a) ఐ.టి.

ii) రాన్‌బాక్స్ b) నట్లు, బోల్టులు

iii) ఇన్ఫోసిస్ c) ఆటోమొబైల్స్

iv) సుందరం ఫాస్ట్‌నర్స్ d) ఔషధాలు

A) i-b, ii-c, iii-d, iv-a B) i-c, ii-d, iii-a, iv-b

C) i-a, ii-b, iii-c, iv-d D) i-b, ii-a, iii-d, iv-c

13. రొట్టె - శాంతి అనేది రష్యాలో జరిగిన ఏ విప్లవ నినాదం? ( )

A) మార్చి విప్లవం B) మే విప్లవం

C) అక్టోబర్ విప్లవం D) డిసెంబరు విప్లవం

14. 1937 ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని ప్రావిన్సుల్లో విజయం సాధించింది? ( )

A) 8 B) 6 C) 9 D) 11

15. భారతదేశంలో రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఎవరికి ఉంది? ( )

A) సుప్రీంకోర్టు B) హైకోర్టు C) పార్లమెంటు D) శాసనసభలు

16. ఏ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిషేధం? ( )

A) దేవాలయాలు B) మసీదులు C) చర్చిలు D) పైవన్నీ

www.eenadupratibha.net

17. కిందివాటిలో సరైన జతను గుర్తించండి. ( )

A) జగిత్యాల జైత్రయాత్ర - 1978

B) తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ - 1990

C) తెలంగాణ మహాసభ - 1996

D) శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటు - 2012

18. కిందివాటిని కాలక్రమానుసారంగా అమర్చండి. ( )

ఎ) భారత ప్రభుత్వ చట్టం అమలు

బి) క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభం

సి) నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణం

డి) సంస్థానాల విలీనం

A) డి, సి, బి, ఎ B) ఎ, బి, సి, డి C) డి, బి, ఎ, సి D) ఎ, సి, బి, డి

19. కిందివాటిలో సరైన స్టేట్‌మెంట్‌ను ఎంపిక చేయండి. ( )

A) చాలా మంది కాంగ్రెస్ నాయకులు హిట్లర్, ముస్సోలినిని వ్యతిరేకించారు.

B) 'సారే జహాసే అచ్ఛా' పాటను రవీంద్రనాథ్ ఠాగూర్ రాశారు.

C) తెభాగ ఉద్యమానికి కాంగ్రెస్ నాయకత్వం వహించింది.

D) నీటి సంరక్షణ కోసం వచ్చిన ఉద్యమం చిప్కో.

20. నైజీరియా దేశం యొక్క ప్రధాన సహజ వనరు? ( )

A) ముడిచమురు B) బొగ్గు C) ఇనుము D) మాంగనీస్

www.eenadupratibha.net

సమాధానాలు

పార్ట్ – A

విభాగం – I

1. భూగర్భ జలాల తగ్గుదలకు మానవుడు ఎలా కారణమో తెలపండి.

జ: భూగర్భ జలాల తగ్గుదలలో మానవుడి పాత్ర ఉంటుంది. ఎలా అంటే

★ జనాభా విస్ఫోటనం ★ తన అవసరాల కోసం పారిశ్రామికీకరణ చేపట్టడం

★ వ్యవసాయాన్ని విస్తృత పరచడం ★ అడవులు నరికివేయడం ★ నీరు ఇంకే ప్రదేశాలు తగ్గడం

2. హిట్లర్ అద్భుతమైన వక్త అని మీరు ఎలా చెప్పగలరు?

జ: హిట్లర్ మంచి వక్త. అతడిలోని ఉద్వేగం, మాటలు ప్రజలను కదిలింపజేశాయి. వర్సయిల్స్ ఒప్పందం రద్దు చేయిస్తానని, జర్మనీని బలమైన దేశంగా మారుస్తానని, జర్మనీ గౌరవం తిరిగి నిలబెడతానని, యువతకు బంగారు భవిష్యత్తు అందిస్తానని, దేశంపై గల విదేశీయుల ఆధిపత్యం తగ్గిస్తానన్న అతడి ప్రసంగం ప్రజలను ఆలోచనలో పడవేసి అతడి వైపు ఆకర్షించేలా చేసింది.

3. శాంతి ప్రాముఖ్యతను తెలుపుతూ యుద్ధాల నివారణ కోసం ఏవైనా రెండు నినాదాలు రాయండి.

జ: ★ యుద్ధం వద్దు - శాంతి ముద్దు ★ ఆయుధాలు వద్దు - అభివృద్ధి ముద్దు

★ యుద్ధం జన నష్టం - శాంతి ప్రాణ రక్షణం ★ యుద్ధం నాశనం - అభివృద్ధి జీవితం

4. ప్రపంచీకరణ వల్ల సహజంగా ప్రభావితమై బలి అవుతున్నవారు ఎవరో తెలపండి.

జ: ప్రపంచీకరణ ప్రభావం అందరిపై ఒకే రకంగా లేదు. ప్రపంచీకరణ వల్ల రైతులు అందులో ముఖ్యంగా చిన్నరైతులు భూములు కోల్పోయి నిర్వాసితులు అవుతున్నారు. అంతేకాక గిరిజనులు తమ ప్రాంతాలను వదులుకోవాల్సి వస్తుంది. కార్మిక చట్టాల్లో మార్పుల వల్ల కార్మికుల జీవితాలు ప్రభావితం అవుతున్నాయి.

5. అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో ప్రజలు ఎదుర్కొనే రెండు సమస్యలు తెలపండి.

జ: ★ ప్రజల ప్రాథమిక హక్కులు నిలిపివేస్తారు. ★ శాంతి భద్రతల పేరుతో అకారణంగా అరెస్టులు జరుగుతాయి.

★ పౌరహక్కుల భంగం, హింస చెలరేగే అవకాశం ఉంటుంది.

★ ధరలు పెరిగి ప్రజలకు భారంగా మారతాయి. కృత్రిమ కొరతను సృష్టిస్తారు.

6. పట్టికను గమనించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

రంగం	వాటా (మొత్తంలో శాతం)	
	ఉపాధి	స్థూల దేశీయోత్పత్తి
వ్యవస్థీకృత	8	50
అవ్యవస్థీకృత	92	50
మొత్తం	100	100

ఎ) భారతదేశంలో అధిక మందికి ఉపాధి కల్పిస్తున్న రంగం?

జ: అవ్యవస్థీకృత రంగం

బి) సాధారణంగా ప్రజలు వ్యవస్థీకృత రంగాన్ని ఎందుకు ఇష్టపడతారు?

జ: ఉద్యోగ భద్రత, నిర్ణీత పనిగంటలు, సెలవులతో కూడిన వేతనం

www.eenadupratibha.net

విభాగం – II

7. పేరాను చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి.

"పట్టణీకరణ పెరగడంలోని ఒక సమస్య భూమిలో కలిసిపోని లేదా కుళ్లిపోవడానికి ఎక్కువ సమయం పట్టే పదార్థాల వినియోగం పెరగడం. దీని వల్ల ఎంతో చెత్తను తొలగించాల్సి ఉంటుంది. ఈ చెత్తను ఎక్కడ వెయ్యాలి? పట్టణ ప్రాంతాలు విస్తరిస్తూ ఉండటంతో వీటిని చెత్త శుద్ధి కర్మాగారాలకు తీసుకువెళ్తున్నారు లేదా గ్రామీణ ప్రాంతాల్లో పడేస్తున్నారు".

జ: ★ పట్టణాల్లో జనాభా పెరగడం, పట్టణాలు విస్తరించడాన్ని పట్టణీకరణ అంటారు.

★ పట్టణాల్లో జనాభా పెరగడం వల్ల వినియోగం పెరిగి చెత్త పేరుకుపోవడం, అంతేకాకుండా భూమిలో కలవని పదార్థాల సంఖ్య పెరగడం సమస్యగా మారింది.

★ చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల తొలగింపు ప్రధాన సమస్యగా మారింది.

★ ప్రస్తుతం కొన్ని పట్టణాల్లో వ్యర్థాలను వినియోగంలోకి తెచ్చి శుద్ధి కేంద్రాలు ఏర్పర్చడం వల్ల అక్కడి చెత్తను శుద్ధి కేంద్రాలకు తరలిస్తున్నారు.

★ శుద్ధి కేంద్రాలు లేని పట్టణాల్లో చెత్తను పట్టణ శివారుల్లో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో పడేస్తున్నారు.

★ పట్టణాల వ్యర్థాల వల్ల గ్రామీణ ప్రాంతాలు కాలుష్యం, పర్యావరణ సమస్యలు ఎదుర్కొంటున్నాయి.

8. అసోం ప్రజల అసంతృప్తికి కారణాలు ఏమిటి?

జ: **అసోం ప్రజల అసంతృప్తికి కారణాలు**

★ బ్రిటిష్ వారి కాలం నుంచి అసోంలో మధ్యస్థాయి ఉద్యోగాల్లో బెంగాలీలు ఉండటం.

★ బెంగాలీ అధికారులు ప్రజలను తక్కువ చేసి చూడటం, రెండో తరగతి పౌరులుగా చూడటం.

★ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా వారే అధికారం చెలాయించడం.

★ అసోం టీ తోటలు వారి చేతిలో ఉండటం, బెంగాలీలనే పనివారిగా పెట్టుకోవడం. దానికి తోడు బంగ్లాదేశ్ నుంచి వలసలు పెరగడం.

★ అసోం ప్రజలు వారి జనాభా తగ్గుతుందని, సొంత రాష్ట్రంలో మైనారిటీలుగా మిగులుతామని తమ భాష, సంస్కృతి, మూలాలు పోతాయని భయపడసాగారు.

9. ప్రపంచ శాంతి స్థాపనలో ఐక్యరాజ్య సమితి పాత్రను వివరించండి.

జ: ★ అమెరికా, రష్యా మధ్య ప్రచ్ఛన్న యుద్ధ నివారణకు విశేష కృషి చేసింది.

★ అణ్వాయుధాలు తగ్గించమని, ఉత్పత్తి ఆపమని అమెరికా, రష్యాలపై ఒత్తిడి చేసింది.

★ మూడో ప్రపంచ యుద్ధం రాకుండా శాంతి స్థాపన కోసం పనిచేసింది.

★ కాంగో స్వాతంత్ర్యం పొందడంలో, అంగోలా పోర్చుగల్ నుంచి స్వాతంత్ర్యం పొందడంలో సహకరించింది.

★ అఫ్గాన్ నుంచి రష్యా వైదొలగడంలో, పాలస్తీనా సమస్య కొంత వరకు పరిష్కారమవడంలో ఐక్యరాజ్య సమితి పాత్ర అద్భుతం.

★ ఇరాక్, ఇరాన్ యుద్ధ విరమణ కోసం కృషి చేసింది.

10. మానవుల జీవన విధానం పర్యావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుపుతూ పర్యావరణ రక్షణకు కొన్ని సూచనలు చేయండి.

జ: ★ ప్రస్తుతం మానవుడు కొన్ని వనరులను వాడుకుంటూ ఆనందకర జీవితం గడపాలని భావిస్తున్నాడు.

★ మార్కెట్ నుంచి అన్ని వస్తువులను ప్లాస్టిక్ సంచుల్లో తెచ్చుకోవడం వల్ల దాని వినియోగం పెరిగింది.

★ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత వాహనాలు కావాలనుకోవడం వల్ల వాహనాలు విపరీతంగా పెరిగాయి.

www.eenadupratibha.net

★ ఆధునికత పేరుతో ఫ్రిజ్‌లు, ఎయిర్ కండీషనర్‌లు, మైక్రో ఓవెన్‌ల వాడకం పెరిగి వాటి నుంచి విషపూరిత రసాయనాలు వెలువడి పర్యావరణంలో కలవడం.

★ విస్తృత వ్యవసాయం పేరుతో విచ్చలవిడిగా ఎరువులు, క్రిమి సంహారకాల వినియోగం పెరగడం.

★ భూగర్భ జలాలపై ఆధారపడటం, అడవుల నరికివేత.

పర్యావరణ పరిరక్షణ కోసం కొన్ని సూచనలు

★ ప్లాస్టిక్ వాడకం నిషేధించాలి. ★ సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించాలి.

★ అడవుల నరికివేతను ఆపి చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలి.

11. కింది పట్టికను పరిశీలించి విశ్లేషించండి.

భారతదేశంలో కొన్ని కీలక ఖనిజాలు తవ్వడంలో వృద్ధి (వేల టన్నుల్లో)

ఖనిజం	1997 - 98	2010
బాక్సైట్	6,108	18,000
బొగ్గు	2,97,000	3,37,000
ఇనుప ఖనిజం	75,723	60,000
క్రోమైట్	1,515	3,800

జ: ★ నిశ్చల ఖనిజ సంపద కలిగిన దేశాల్లో భారతదేశం ఒకటి. ★ ఇనుము, బొగ్గు, బాక్సైట్, క్రోమైట్ ఖనిజాలతో పాటు అనేక ఇతర ఖనిజాలు భారత్‌లో లభిస్తాయి. ★ బొగ్గు వాడకం 1997తో పోలిస్తే 2010 నాటికి రెండింతలు అయింది. ★ ఇనుములో స్వయం సంవృద్ధి వల్ల అధికంగా వెలికి తీసి మన అవసరాలకు వాడటమే కాకుండా ఎగుమతి కూడా చేస్తున్నాం. ★ బాక్సైట్, క్రోమైట్‌ల వినియోగంలో పెరుగుదల వాటి వెలికితీత పెరగడానికి కారణం.

★ ఖనిజాలు విలువైన సంపద. మన అవసరాలు ఎంత ముఖ్యమో భవిష్యత్తు తరాల అవసరాలు కూడా అంతే ముఖ్యం. కాబట్టి వాటిని జాగ్రత్తగా వాడుకోవాలి.

12. ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) అలస్కా 2) మధ్యధరా సముద్రం

3) మడగాస్కర్ 4) ఈ దేశ చక్రవర్తులను జార్జ్ అంటారు

జ:



www.eenadupratibha.net

విభాగం - III

13. జనాభా పెరుగుదల వల్ల ప్రభుత్వాలు ఎదుర్కొనే ఇబ్బందులను మీ సొంత మాటల్లో వివరించండి.

జ: ★ పెరుగుతున్న జనాభా కొన్ని దేశాలకు వరంగా, మరికొన్ని దేశాలకు శాపంగా మారుతుంది. కానీ ప్రభుత్వాలకు అనేక ఇబ్బందులు కలుగుతాయి.

★ పెరుగుతున్న జనాభాకు సరిపడా వనరులు ప్రభుత్వం వద్ద లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి.

★ గృహ వసతి, విద్య, వైద్య సౌకర్యాల కొరత ఏర్పడుతుంది.

★ ఉపాధి అవకాశాల కల్పన భారంగా మారుతుంది.

★ రవాణా, రహదారులు, నీటి సదుపాయాల కల్పనలో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి.

★ సరిపడా ఆహార నిల్వలు లేకున్నా, వ్యవసాయ ఉత్పత్తులు తగ్గినా ఆహార సంక్షోభం ఏర్పడుతుంది.

★ దిగుమతులు ఆర్థిక భారాన్ని మోపుతాయి.

★ పట్టణాల్లో మురికి వాడలు పెరగడం వల్ల ప్రభుత్వానికి సవాళ్లు పరిణమిస్తాయి.

★ అభివృద్ధి కుంటుపడుతుంది. పేదరికం, నిరుద్యోగం పెరుగుతాయి.

14. తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేయడానికి గల కారణాలు ఏమిటి?

జ: ★ అసమాన అభివృద్ధి ఉండటం.

★ ఇతర ప్రాంతాలతో పోలిస్తే అక్షరాస్యతలో వెనుకబాటుతనం.

★ స్థానిక ఉద్యోగాలు ఇతర ప్రాంతాల వారు పొందడం.

★ తెలంగాణ వనరులు ఇతర ప్రాంతాలకు తరలించడం.

★ సాగునీటి సౌకర్యాల్లో కొరత, అసమానత.

★ తమ భాష, సంస్కృతి పట్ల చిన్నచూపు.

★ తెలంగాణ కవులు, కళాకారులకు ప్రాధాన్యం లేకపోవడం.

★ తెలంగాణ చరిత్ర పట్ల వివక్షత.

★ తెలంగాణ ప్రాంత సంప్రదాయాలు, పండుగలు, జాతరలకు ప్రాధాన్యం లేకపోవడం.

15. కింది పేరాను చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి.

"దేశంలో అభివృద్ధిపై దృష్టి పెట్టినప్పటికీ అది నిజమైన లబ్ధిదారులకు చేరడం లేదని రాజీవ్‌గాంధీ గుర్తించారు. ప్రఖ్యాతి గాంచిన ఒక ఉపన్యాసంలో పేదల కోసం ఖర్చు పెడుతున్న ప్రతి రూపాయిలో 15 పైసలు కూడా వారిని చేరడం లేదని రాజీవ్‌గాంధీ అన్నారు".

జ: ★ ఇందిరాగాంధీ తదుపరి ప్రధానిగా రాజీవ్‌గాంధీ నియమితులయ్యారు.

★ గత ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చాయి.

★ సంక్షేమ పథకాల ఉద్దేశం ప్రజలను పేదరికం నుంచి పైకి లాగడం.

★ ప్రభుత్వం అభివృద్ధి కోసం చేస్తున్న ఖర్చు సక్రమంగా వినియోగించబడటం లేదు.

★ అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరడం లేదు.

★ ప్రభుత్వం పెడుతున్న ఖర్చులో 15 పైసలు కూడా వారికి చేరడం లేదు.

★ నాయకులు, అధికారులు, దళారులు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా చేయడం లేదు.

★ ప్రభుత్వం చేస్తున్న ఖర్చు ప్రజలకు చేరితే పేదరికం తగ్గేదని రాజీవ్‌గాంధీ భావన.

www.eenadupratibha.net

16. భారతదేశ అభివృద్ధిలో హిమలయాల పాత్ర ఉందని ఎలా నిరూపించగలరో తెలపండి.

జ: ★ దేశానికి పెట్టని గోడలా ఉండి రక్షణ కవచంలా ఉన్నాయి. ★ సరైన రుతుపవన వ్యవస్థకు కారణం.
★ జీవనదులకు కారణం. ★ సంవృద్ధి వ్యవసాయం, విద్యుత్ ఉత్పత్తికి కారణం.
★ పర్యాటకులను ఆకర్షించడం, ప్రభుత్వాలకు అధిక లాభాలకు కారణం. ★ ఒండ్రు మైదానాలు ఏర్పడటానికి కారణం.
★ విభిన్న శీతోష్ణస్థితికి కారణం. ★ దేశాభివృద్ధి హిమాలయాలపై ఆధారపడింది అనడంలో అతిశయోక్తి లేదు.

17. కింది పట్టికను పరిశీలించి, విశ్లేషించండి.

అమెరికా, రష్యా అణ్వాయుధ నిల్వలు		
సంవత్సరం	అమెరికా	రష్యా
1965	33,000	10,000
1975	25,000	32,000
1985	24,000	45,000
1995	12,000	25,000
2005	11,000	16,000

జ: ★ రెండో ప్రపంచ యుద్ధం తదుపరి ప్రపంచం సిద్ధాంతపరంగా రెండు శిబిరాలుగా మారింది.
★ పెట్టుబడిదారి విధానానికి అమెరికా, కమ్యునిజానికి రష్యా నాయకత్వం వహించాయి.
★ ప్రపంచ ఆధిపత్యం కోసం రెండు శిబిరాల మధ్య పోరు 1945లో ప్రారంభమై 1991 వరకు కొనసాగింది.
★ సంప్రదాయ యుద్ధంలా కాకుండా పరోక్ష యుద్ధం కొనసాగించాయి. దీన్నే ప్రచ్ఛన్న యుద్ధం అంటారు.
★ రెండు శిబిరాలు పోటాపోటీగా ఆయుధాలు, అణ్వాయుధాలను పెంచాయి.
★ అగ్ర రాజ్యాలైన అమెరికా, రష్యా తమ ఆధిపత్యాన్ని అణ్వాయుధాల రూపంలో చూపాయి.
★ ఐక్యరాజ్య సమితి, ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల ఆయుధ పోటీ, ప్రచ్ఛన్న యుద్ధం తగ్గింది.

18. భారతదేశ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) ఆరావళి పర్వతాలు 2) సట్లెజ్ నది 3) ఉత్కళ్ తీరం 4) చెన్నై 5) నీలగిరి పర్వతాలు 6) ఎవరెస్ట్ శిఖరం

జ:



పార్ట్ - B

1-D; 2-C; 3-A; 4-D; 5-D; 6-C; 7-A; 8-B; 9-C; 10-D; 11-D; 12-B; 13-A; 14-A; 15-C; 16-D; 17-A; 18-B; 19-A; 20-A.

www.eenadupratibha.net

TENTH CLASS MODEL PAPER - 2 (TS)

SUMMATIVE ASSESSMENT - 2 (2022 - 23)

SOCIAL STUDIES (Telugu Version)

Time: 3 Hrs. | **PART - A and B** | **Max.Marks: 80**

సూచనలు: 1) ప్రశ్నలను బాగా చదివి అర్థం చేసుకుని జవాబులు రాయాలి.

2) పార్ట్ – A లోని ప్రశ్నలకు సమాధానాలను మీకిచ్చిన జవాబు పత్రంలో రాయాలి.

3) ఇచ్చిన పటాన్ని పార్ట్ – A జవాబు పత్రానికి జతచేయండి.

4) పార్ట్ – B ని పార్ట్ – A జవాబు పత్రానికి జతచేయండి.

5) పార్ట్ – A లో I, II, III అనే మూడు విభాగాలు ఉంటాయి.

6) ప్రతి విభాగంలో ఇచ్చిన సూచనలను అనుసరించి సమాధానాలను స్పష్టంగా రాయండి.

www.eenadupratibha.net

సమయం: 2.30 గంటలు | పార్ట్ - A | మార్కులు: 60

విభాగం - I

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $6 \times 2 = 12$

ii) ప్రతి ప్రశ్నకు 3 – 4 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

1. వ్యవసాయ వైవిధ్యీకరణ వల్ల కలిగే రెండు ప్రయోజనాలను తెలపండి.
2. జపాన్ భారత జాతీయ సైనికులను సుభాష్ చంద్రబోస్‌కు అప్పగించడానికి కారణం ఏమిటి?
3. పర్యావరణ సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం తెలుపుతూ రెండు నినాదాలు రాయండి.
4. ఎత్తయిన ప్రాంతాలు ఎందుకు చల్లగా ఉంటాయి? రెండు చల్లటి నగరాల పేర్లు తెలపండి.
5. భారతదేశం ఎందుకు ఏక పౌరసత్వాన్ని స్వీకరించింది?
6. కింది పట్టికను గమనించి ఎ, బి ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

భారత నదులు		
నది	జన్మస్థానం	పొడవు
సింధు	కైలాస పర్వతం	2580 కి.మీ.
బ్రహ్మపుత్ర	సాంగ్‌పో	2900 కి.మీ.
గోదావరి	నాసిక్-త్రయంబకం	1450 కి.మీ.
కృష్ణా	మహాబలేశ్వరం	1400 కి.మీ.

ఎ) దక్షిణ భారతంలో ప్రవహిస్తున్న నదులు ఏవి?

బి) సింధూ నది పొడవు ఎంత?

విభాగం - II

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $6 \times 4 = 24$

ii) ప్రతి ప్రశ్నకు 5 – 6 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

7. పేరాను చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించండి.

'భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలోని అనేక ఇతర రాష్ట్రాల్లో మాదిరిగానే హిమాచల్ ప్రదేశ్‌లోనూ విద్యా స్థాయి చాలా తక్కువగా ఉంది. కొండ ప్రాంతం కావడంతో చాలా గ్రామాల్లో జనసాంద్రత చాలా తక్కువ'.

8. సంకీర్ణ ప్రభుత్వాలు తొలి రోజుల్లో ఎందుకు ఐదు సంవత్సరాల కాలం పూర్తి చేసుకునేవి కావు, వివరించండి.

9. ఒక పార్టీ ప్రాంతీయ పార్టీ హోదా పొందాలంటే అర్హతలు ఏమిటి? కొన్ని ప్రాంతీయ పార్టీల పేర్లను ఉదాహరణగా ఇవ్వండి.

10. సైనిక ఒప్పందాల వల్ల అగ్రరాజ్యాలు ఎలా లాభపడ్డాయి?

11. కింది పట్టికను పరిశీలించి విశ్లేషించండి.

సాగునీటి కింద ఉన్న నికర విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో)			
ప్రాంతం	1955–56	2006–07	వృద్ధి శాతం
ఆంధ్ర	17	23	135
తెలంగాణ	7	19	257

12. ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) అఖిల ఆసియా వాదం నినాదాన్ని ఇచ్చిన దేశం

2) ఈజిప్టు

3) సూయజ్ కాలువ

4) కరేబియన్ సముద్రం

విభాగం - III

సూచనలు: i) ఏవైనా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $4 \times 6 = 24$

ii) ప్రతి ప్రశ్నకు 8 – 10 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 6 మార్కులు.

13. ప్రజా పంపిణీ వ్యవస్థలోని లోపాలను తెలుపుతూ నివారణ మార్గాలను సూచించండి.

14. ఎన్నికల సమయంలో అధికార పార్టీ ఎలాంటి నియమాలను పాటించాలి?

15. కింద ఇచ్చిన పేరాను చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించండి.

'1990 కాలంలో ప్రత్యేకించి నైజర్ డెల్టా ప్రాంతంలో ప్రజల ఆందోళన క్రమేపీ పెరగసాగింది. స్థానిక గిరిజన తెగలు సంవత్సరాల తరబడి జరిగిన జీవావరణ నష్టానికి పరిహారం చెల్లించాలని, తమ ప్రాంతంలోని చమురు వనరులపై తమకు నియంత్రణ కావాలని పోరాడసాగాయి'.

16. బహుళ జాతి కంపెనీల వల్ల స్థానిక కంపెనీలు ఎదుర్కొనే సమస్యలు, అవి పొందే ప్రయోజనాలను తెలపండి.

www.eenadupratibha.net

17. కింది పట్టికను పరిశీలించి, విశ్లేషించండి.

ప్రపంచ జనాభా – గతం, భవిష్యత్తు సంవత్సరం అంచనా (మిలియన్లలో)									
ప్రాంతం/సంవత్సరం	**1500**	**1600**	**1700**	**1800**	**1900**	**1950**	**1999**	**2012**	**2050**
ప్రపంచం	458	580	682	978	1650	2521	5978	7052	8909
ఆఫ్రికా	86	114	106	107	133	221	767	1052	1766
ఆసియా	243	339	436	635	947	1402	3634	4250	5268
యూరప్	84	111	125	203	408	647	729	740	628

18. భారతదేశ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) పగులు లోయలో ప్రవహించే నది
2) చిల్కా సరస్సు
3) కోరమండల్ తీరం
4) థార్ ఎడారి
5) లక్షదీవులు
6) కోహిమా

సమయం: 30 నిమిషాలు **పార్ట్ – B** మార్కులు: 20

సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2) ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానం ఎన్నుకుని దాన్ని సూచించే అక్షరాన్ని **(A/B/C/D)** బ్రాకెట్లలో **(Capital Letter)** రాయండి.

3) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

4) సమాధానాలు ప్రశ్నపత్రంలో రాయండి.

5) దిద్దిన, కొట్టివేసి రాసిన లేదా చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. **20 × 1 = 20**

1. భారత్‌తో పాటు అలీన విధానం అనుసరించిన దేశాలు ( )

A) ఈజిప్టు, ఇండోనేసియా, యుగోస్లేవియా
B) నైజీరియా, బ్రెజిల్, అంగోలా
C) ఉత్తర కొరియా, మడగాస్కర్, న్యూజిలాండ్
D) కెనడా, క్యూబా, జమైకా

2. 1977లో భారతదేశానికి ఆరో రాష్ట్రపతిగా ఎంపికైనవారు? ( )

A) వి.వి.గిరి B) జ్ఞానీ జైల్‌సింగ్ C) హిదయతుల్లా D) నీలం సంజీవ రెడ్డి

3. తెలంగాణలో రైతు ఆత్మహత్యలకు కారణం ( )

A) బోరుబావులు ఎండిపోవడం
B) కాలువ నీటి సదుపాయం లేకపోవడం
C) తగినంత వర్షం లేకపోవడం
D) పైవన్నీ

4. ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు ఉద్దేశం ( )

A) పెట్టుబడుల ఆకర్షణ
B) పన్నులు పెంచుకోవడం
C) ఎగుమతుల ప్రోత్సాహం
D) దిగుమతులను అరికట్టడం

5. శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటు ఉద్దేశం ( )

A) తెలంగాణ ఏర్పాటు సాధ్యాసాధ్యాలు
B) రాయలసీమ ఏర్పాటు
C) కోస్తాంధ్ర ఏర్పాటు
D) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రక్షణ కోసం

www.eenadupratibha.net

6. భారత ప్రధానుల వరుస క్రమం ( )

A) జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ

B) జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ

C) జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, రాజీవ్ గాంధీ

D) జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ

7. భూమి లేని రైతు కోరిక ( )

A) మరికొన్ని రోజుల ఉపాధి B) శ్రమకు తగిన ఫలితం

C) సమాజంలో గౌరవం D) పైవన్నీ

8. ప్రస్తుత భారత రాష్ట్రపతి ( )

A) రామ్‌నాథ్ కోవింద్ B) వెంకయ్య నాయుడు

C) ద్రౌపది ముర్ము D) నరేంద్ర మోదీ

9. తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ( )

A) జగదీశ్ రెడ్డి B) నిరంజన్ రెడ్డి C) హరీశ్ రావు D) శ్రీనివాస్ గౌడ్

10. కిందివాటిలో ఏ రాష్ట్రానికి సముద్ర తీరం లేదు? ( )

A) గుజరాత్ B) కేరళ C) గోవా D) తెలంగాణ

11. నైపుణ్యం ఉన్న శ్రామికులు వెళ్తున్న దేశం ఏది? ( )

A) దుబాయ్ B) కువైట్ C) కెనడా D) శ్రీలంక

12. కిందివాటిని జతపరచండి. ( )

i) శిశిర ఋతువు	a) జనవరి - ఫిబ్రవరి
ii) హేమంత ఋతువు	b) నవంబరు - డిసెంబరు
iii) శరద్ ఋతువు	c) జులై - ఆగస్టు
iv) వర్ష ఋతువు	d) సెప్టెంబరు - అక్టోబరు

A) i-a, ii-b, iii-c, iv-d B) i-a, ii-b, iii-d, iv-c

C) i-c, ii-a, iii-d, iv-b D) i-d, ii-c, iii-b, iv-a

13. జపాన్ భారత సైనికులను సుభాష్ చంద్రబోస్‌కు అప్పగించడానికి కారణం ( )

A) బోస్ జపాన్‌కు సహకరిస్తానని చెప్పడం B) బోస్ బ్రిటన్‌కు వ్యతిరేకంగా యుద్ధం చేయడం

C) బోస్ అమెరికాకు సహకరించడం D) బోస్ జర్మనీతో యుద్ధం చేస్తాననడం

14. ఎన్నికలకు 48 గంటల ముందు మద్య నిషేధం అనే సూచన చేసినవారు? ( )

A) గాంధీజీ B) రాజాజీ

C) టి.ఎన్.శేషన్ D) బాలగంగాధర్ తిలక్

15. రాష్ట్రపతి ఎవరి నివేదికను అనుసరించి మంత్రిమండలి సూచనతో రాష్ట్రపతి పాలన విధిస్తారు? ( )

A) ముఖ్యమంత్రి B) స్పీకర్ C) ప్రధాని D) గవర్నరు

www.eenadupratibha.net

16. మార్టిన్ లూథర్ కింగ్ ఏ దేశంలో నల్లజాతి వారి హక్కుల కోసం పోరాడారు? ( )

A) దక్షిణాఫ్రికా B) క్యూబా C) వెస్టిండీస్ D) అమెరికా

17. కిందివాటిలో సరైన జతను గుర్తించండి. ( )

A) టెలికాం విప్లవం - వి.పి.సింగ్

B) అకాలీదళ్ - గుజరాత్

C) రూ.2 కిలో బియ్యం - చంద్రబాబు నాయుడు

D) గరీబీ హఠావో నినాదం - ఇందిరా గాంధీ

18. కిందివాటిని కాలక్రమానుసారంగా అమర్చండి. ( )

ఎ) హిట్లర్ ఛాన్సలర్‌గా నియమితులవడం

బి) నానాజాతి సమితి ఏర్పాటు

సి) రష్యాలో లెనిన్ అధికారంలోకి రావడం

డి) వర్సైయిల్ సంధి

A) ఎ, డి, సి, బి B) డి, బి, సి, ఎ C) సి, డి, ఎ, బి D) ఎ, బి, సి, డి

19. కిందివాటిలో సరైన స్టేట్‌మెంట్‌ను ఎంపిక చేయండి. ( )

A) మొదటి సాధారణ ఎన్నికలు 1952లో జరగలేదు.

B) జాతీయ ఓటరు దినోత్సవం జనవరి 15.

C) జనసేన, శివసేన, అస్సాం గణ పరిషత్ జాతీయ పార్టీలు.

D) సరళీకృత ఆర్థిక విధానాన్ని అనుసరించింది పి.వి.నరసింహారావు ప్రభుత్వం.

20. చెర్నోబిల్ దేనికి ప్రసిద్ధి? ( )

A) థర్మల్ విద్యుత్ B) జల విద్యుత్ C) సోలార్ విద్యుత్ D) అణు విద్యుత్

www.eenadupratibha.net



TENTH CLASS MODEL PAPER - 3 (TS)

SUMMATIVE ASSESSMENT - 2 (2022 - 23)

SOCIAL STUDIES (Telugu Version)

Time: 3 Hrs. PART - A and B Max.Marks: 80

సూచనలు: 1) ప్రశ్నలను బాగా చదివి అర్థం చేసుకుని జవాబులు రాయాలి.

2) పార్ట్ – A లోని ప్రశ్నలకు సమాధానాలను మీకిచ్చిన జవాబు పత్రంలో రాయాలి.

3) ఇచ్చిన పటాన్ని పార్ట్ – A జవాబు పత్రానికి జతచేయండి.

4) పార్ట్ – B ని పార్ట్ – A జవాబు పత్రానికి జతచేయండి.

5) పార్ట్ – A లో I, II, III అనే మూడు విభాగాలు ఉంటాయి.

6) ప్రతి విభాగంలో ఇచ్చిన సూచనలను అనుసరించి సమాధానాలను స్పష్టంగా రాయండి.

సమయం: 2.30 గంటలు పార్ట్ - A మార్కులు: 60

విభాగం - I

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $6 \times 2 = 12$

ii) ప్రతి ప్రశ్నకు 3 – 4 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

1. భారతదేశంలో చిన్న రైతులు ఎదుర్కొంటున్న రెండు సమస్యలు తెలపండి.
2. ఆర్థిక మాంద్యం సమయంలో రూజ్‌వెల్ట్ అమెరికాలో ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశారు?
3. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను తెలుపుతూ రెండు నినాదాలు రాయండి.
4. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే రెండు లాభాలను తెలపండి.
5. హిందూ మహాసభ ఏర్పాటు ఉద్దేశం తెలపండి.
6. కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానం రాయండి.

ప్రతి వెయ్యి మంది పురుషులకు స్త్రీలు					
ప్రాంతం	హరియాణా	పంజాబ్	తెలంగాణ	కేరళ	అమెరికా
లింగ నిష్పత్తి	870	880	988	1040	1050

ఎ) లింగ నిష్పత్తి అంటే ఏమిటి?

బి) లింగ నిష్పత్తి అధికంగా ఉండే భారత రాష్ట్రం ఏది?

www.eenadupratibha.net

విభాగం - II

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **6 × 4 = 24**

ii) ప్రతి ప్రశ్నకు 5 – 6 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

7. పేరాను చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించండి.

"గ్రామీణ ప్రాంత కార్మికుల్లో అధిక శాతం తక్కువ కాలానికి ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలోని సంక్షోభ పరిస్థితుల వల్ల వలస వెళ్తారు. వీళ్లు ప్రధానంగా వ్యవసాయ కూలీలు, సన్నకారు రైతులు, తక్కువ ఆదాయం ఉన్న వాళ్లు, దళితులు, ఆదివాసీలు".

8. భారతదేశంలో క్విట్ ఇండియా ఉద్యమం జరిగిన తీరును వివరించండి.

9. రిటర్నింగ్ అధికారి ఎన్నికల సమయంలో ఎలాంటి విధులు నిర్వహిస్తారు?

10. రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనను ఏయే సందర్భాల్లో విధిస్తారు?

11. కింది పట్టికను పరిశీలించి విశ్లేషించండి.

2007లో సాగునీటి కింద ఉన్న నికర విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో)

ప్రాంతం	బావులు	కాలువలు	చెరువులు	ఇతరాలు
ఆంధ్ర	5	13	2.5	2.5
తెలంగాణ	14	2.5	2	0.5

12. ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) జపాన్‌పై అణుబాంబులు వేసిన దేశం

2) హిందూ మహాసముద్రం

3) జమైకా

4) మాస్కో

విభాగం - III

సూచనలు: i) ఏవైనా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4 × 6 = 24**

ii) ప్రతి ప్రశ్నకు 8 – 10 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 6 మార్కులు.

13. ప్రభుత్వాలు తరచూ విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తాయి. ఎందుకు?

14. దేశ ఐక్యతను కాపాడటానికి ముసాయిదా రాజ్యాంగం అవలంబించిన విధానాలేమిటి?

15. ఇచ్చిన పేరాను చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యాంచండి.

"సర్దార్ సరోవర్ ఆనకట్ట నిర్మాణాన్ని ఆపడంలో నర్మదా బచావో ఆందోళన్ విఫలమైనప్పటికీ అందరూ అభివృద్ధి స్వభావం గురించి ఆలోచించేలా చేయడంలో అది విజయం సాధించింది. అది పేదవాళ్ల ప్రయోజనాల కోసమా లేదా ధనికులు, శక్తిమంతుల కోసమా అని ఆలోచింపజేసింది".

16. భారత గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగాలు కల్పించడానికి తీసుకోవాల్సిన చర్యలు తెలపండి.

www.eenadupratibha.net

17. కింది పట్టికను పరిశీలించి విశ్లేషించండి.

2007 - 08లో భారతదేశంలో స్వల్పకాల వలసదారుల సామాజిక నేపథ్యం	
వివిధ వర్గాలు	వలసల శాతం
షెడ్యూల్డ్ కులాలు	19
షెడ్యూల్డ్ తెగలు	23
ఇతర వెనుకబడిన తరగతులు	40
ఇతరులు	18

18. భారతదేశ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) బ్రహ్మపుత్ర నది　　2) సిక్కిం రాజధాని

3) శివాలిక్ శ్రేణి　　4) కొల్లేరు సరస్సు

5) అండమాన్ దీవి　　6) ఛోటానాగ్‌పూర్ పీఠభూమి

సమయం: 30 నిమిషాలు　　**పార్ట్ – B**　　మార్కులు: 20

సూచనలు:

1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2) ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానం ఎన్నుకుని దాన్ని సూచించే అక్షరాన్ని **(A/B/C/D)** బ్రాకెట్లలో **(Capital Letter)** రాయండి.

3) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

4) సమాధానాలు ప్రశ్నపత్రంలో రాయండి.

5) దిద్దిన, కొట్టివేసి రాసిన లేదా చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. **$20 \times 1 = 20$**

1. పోస్టల్ బ్యాలెట్ ఎవరి కోసం? ( )

A) ఉద్యోగులు　B) రాజకీయ నాయకులు

C) ఎన్నికల అధికారులు　D) ప్రవాస భారతీయులు

2. జియోనిస్టు ఉద్యమాన్ని ప్రారంభించినవారు ( )

A) క్రైస్తవులు　B) ముస్లింలు　C) బౌద్ధులు　D) యూదులు

3. తెలంగాణలో భూముల అమ్మకం, కొనుగోలుకు పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం ఎవరి అనుమతి తప్పనిసరి? ( )

A) ప్రణాళిక సంఘం　B) గవర్నర్

C) ప్రాంతీయ మండలి　D) ప్రధానమంత్రి

4. "భారత రాజ్యాంగంలో కొత్తదనం ఏమీలేదు. ఇది 1935 భారత ప్రభుత్వం చట్టానికి నకలు" అని విమర్శించినవారు? ( )

A) ఎస్.కె.ముస్షీ　B) రోహిణీ కుమార్　C) మౌలానా హస్రత్　D) ఎస్.సి.బెనర్జీ

5. కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న నగరం ( )

A) మంగళూరు　B) బెంగళూరు　C) చిక్‌మగళూరు　D) బళ్లారి

www.eenadupratibha.net

6. 'వాగ్ధత భూమి' అని దేన్ని పిలుస్తారు? ( )

A) ఇరాన్ B) పాలస్తీనా C) సిరియా D) అఫ్గానిస్థాన్

7. సేంద్రియ ఎరువుల వాడకం వైపు మొగ్గిన తొలి భారత రాష్ట్రం ( )

A) అస్సాం B) నాగాలాండ్ C) సిక్కిం D) త్రిపుర

8. వర్షాలు తగ్గడానికి కారణం ( )

A) అడవుల నరికివేత B) ఉష్ణోగ్రతలు పెరగడం C) వాతావరణ మార్పులు D) పైవన్నీ

9. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ( )

A) కె.టి. రామారావు B) హరీశ్‌రావు C) సబిత ఇంద్రారెడ్డి D) సత్యవతి రాథోడ్

10. ప్రస్తుత భారత ప్రధాన ఎన్నికల అధికారి ఎవరు? ( )

A) అనిల్ సిన్హా B) రాజీవ్ కుమార్ C) మనోజ్ తివారి D) సునీల్ అరోరా

11. అవ్యవస్థీకృత రంగ కార్మికుల కోరిక ( )

A) వేతనాల పెంపు B) వేతనంతో కూడిన సెలవు

C) వారాంతపు సెలవు D) పైవన్నీ

12. కిందివాటిని జతపరచండి. ( )

i) క్రుహత్ బంది a) మత్తు పానీయాల నిషేధం

ii) నషా బంది b) చెట్లను నరకడం నిషేధం

iii) నస్ బంది c) పశువులు స్వేచ్ఛగా మేయడం నిషేధం

iv) చెరాయి బంది d) అధిక సంతానం నిషేధం

A) i-a, ii-b, iii-c, iv-d B) i-b, ii-a, iii-d, iv-c

C) i-c, ii-b, iii-a, iv-d D) i-b, ii-a, iii-c, iv-d

13. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ వారికి మద్దతు ఇచ్చిన భారతదేశ పార్టీ ఏది? ( )

A) కాంగ్రెస్ B) ముస్లింలీగ్ C) కమ్యూనిస్టు పార్టీ D) లిబరల్ పార్టీ

14. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇతర దేశాలపై దాడులు ప్రారంభించిన దేశాలు ( )

A) జర్మనీ, అమెరికా, జపాన్ B) జర్మనీ, ఇటలీ, జపాన్

C) జపాన్, చైనా, బ్రిటన్ D) రష్యా, చైనా, ఇటలీ

15. జె.పి.ఉద్యమం ఏ రాష్ట్రాల్లో ఉద్ధృతంగా కొనసాగింది? ( )

A) అస్సాం, బిహార్ B) గుజరాత్, బిహార్ C) ఒరిస్సా, అస్సాం D) జార్ఖండ్, గుజరాత్

16. కిందివాటిలో గిరిజన భాష కానిది? ( )

A) సంతాలి B) గోండి C) ఓరాన్ D) మలయాళీ

17. కిందివాటిలో సరైన జతను గుర్తించండి. ( )

A) సారా నిషేధ ఉద్యమం - తమిళనాడు B) మైరా పైబీ ఉద్యమం - త్రిపుర

C) భోపాల్ గ్యాస్ దుర్ఘటన - మధ్యప్రదేశ్ D) చిప్కో ఉద్యమం - హిమాచల్‌ప్రదేశ్

www.eenadupratibha.net

18. కిందివాటిని కాలక్రమానుసారంగా అమర్చండి. ( )

ఎ) షాబానో కేసు బి) జనతా పార్టీ అధికారంలోకి రావడం

సి) రాజీవ్‌గాంధీ హత్య డి) 73, 74వ రాజ్యాంగ సవరణలు

A) ఎ, డి, బి, సి B) సి, డి, ఎ, బి C) సి, ఎ, బి, డి D) బి, ఎ, సి, డి

19. కిందివాటిలో సరైన స్టేట్‌మెంట్‌ను ఎంపిక చేయండి. ( )

A) అరబ్ - ఇజ్రాయెల్ యుద్ధం 1969లో ప్రారంభం.

B) బంగ్లాదేశ్ యుద్ధంలో భారత్ భాగస్వామి కాలేదు.

C) 1969లో మేఘాలయ నూతన రాష్ట్రంగా ఆవిర్భవించింది.

D) కర్ణాటకలో ప్రధాన కులాలు రెడ్డి, కమ్మ.

20. ఎన్నికల్లో ఓటు వేయడం అనేది మన ( )

A) ప్రాథమిక హక్కు B) రాజకీయ హక్కు C) ఆర్థిక హక్కు D) నైతిక హక్కు

www.eenadupratibha.net

TENTH CLASS MODEL PAPER - 4 (TS)

SUMMATIVE ASSESSMENT - 2 (2022 - 23)

SOCIAL STUDIES (Telugu Version)

Time: 3 Hrs. PART - A and B Max.Marks: 80

సూచనలు: 1) ప్రశ్నలను బాగా చదివి అర్థం చేసుకుని జవాబులు రాయాలి.

2) పార్ట్ – A లోని ప్రశ్నలకు సమాధానాలను మీకిచ్చిన జవాబు పత్రంలో రాయాలి.

3) ఇచ్చిన పటాన్ని పార్ట్ – A జవాబు పత్రానికి జతచేయండి.

4) పార్ట్ – B ని పార్ట్ – A జవాబు పత్రానికి జతచేయండి.

5) పార్ట్ – A లో I, II, III అనే మూడు విభాగాలు ఉంటాయి.

6) ప్రతి విభాగంలో ఇచ్చిన సూచనలను అనుసరించి సమాధానాలను స్పష్టంగా రాయండి.

www.eenadupratibha.net

సమయం: 2.30 గంటలు పార్ట్ - A మార్కులు: 60

విభాగం - I

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $6 \times 2 = 12$

ii) ప్రతి ప్రశ్నకు 3 – 4 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

1. పట్టణంలోని నిరుద్యోగ యువత ఎలాంటి అభివృద్ధి లక్ష్యాలు కోరుకుంటుంది?
2. తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి చేపట్టిన రెండు కార్యక్రమాలు తెలపండి.
3. పశ్చిమ విక్షోభాలు అంటే ఏమిటి?
4. సహజ వనరుల సంరక్షణ కోరుతూ రెండు నినాదాలు తయారు చేయండి.
5. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల కలిగిన రెండు ఫలితాలను తెలపండి.
6. కింది పట్టికను పరిశీలించి a, b ప్రశ్నలకు సమాధానాలివ్వండి.

కొండలు	రాష్ట్రం
నాగా కొండలు	నాగాలాండ్
మణిపురి కొండలు	మణిపుర్
ఖాసి, గారో	మేఘాలయ
మిజో కొండలు	మిజోరాం

a) మేఘాలయ రాష్ట్రంలో పూర్వాంచల్‌ని ఏ పేరుతో పిలుస్తారు?

b) నాగా కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

విభాగం - II

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $6 \times 4 = 24$

ii) ప్రతి ప్రశ్నకు 5 – 6 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

7. పేరాను చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి.

"మన దేశంలో వివిధ రాష్ట్రాలు, జన సముదాయాల మధ్య నీటి వినియోగం అనేది ఒక పెద్ద సమస్యగా మారిందనేది సత్యం. ఇలాంటి వివాదాలను పరిష్కరించి, అందరికీ సమన్యాయం చేయడం కేంద్రం బాధ్యత".

8. రాజ్యాంగ సభకు జరిగిన ఎన్నికల్లో అన్ని వర్గాల వారు రాజ్యాంగ సభకు ఎంపికయ్యారని ఎలా తెలుపగలరు?

9. భోపాల్ గ్యాస్ దుర్ఘటన బాధితుల డిమాండ్లు ఏమిటి?

10. హరిత విప్లవం వల్ల ప్రయోజనాలు ఏమిటి?

11. కింది పట్టికను పరిశీలించి విశ్లేషించండి.

ఉద్యమం	నాయకత్వం
చిప్కో ఉద్యమం	సుందర్‌లాల్ బహుగుణ
నర్మద బచావో ఆందోళన్	మేధా పాట్కర్
పౌరహక్కుల ఉద్యమం	మార్టిన్ లూథర్ కింగ్
సారా ఉద్యమం	నెల్లూరు జిల్లా మహిళలు

12. ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) ఐస్‌లాండ్ 2) వియత్నాం 3) బాస్ జలసంధి 4) పెరూ

విభాగం - III

సూచనలు: i) ఏవైనా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $4 \times 6 = 24$

ii) ప్రతి ప్రశ్నకు 8 – 10 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 6 మార్కులు.

13. రాజకీయాల్లో కుల ప్రాధాన్యత వివరించండి.

14. పెద్దమనుషుల ఒప్పందంలోని అంశాలను వివరించండి.

15. కింద ఇచ్చిన పేరాను చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి.

"రెండో ప్రపంచ యుద్ధం నీడలో జర్మనీ మారణహోమం చేపట్టింది. దీని ఫలితంగా యూరప్‌లో ఎంపిక చేసిన, అమాయకులైన పౌరులు పెద్దసంఖ్యలో హతులయ్యారు. అలా చనిపోయిన వారిలో 60 లక్షల మంది యూదులు, 2 లక్షల మంది జిప్సీలు, 10 లక్షల పోలిష్ పౌరులు, మానసిక, శారీరక వైకల్యంగా ఉన్నవాళ్లుగా పేర్కొనే 70 వేల మంది జర్మన్లు, ఇంకా అనేకమంది రాజకీయ ప్రత్యర్థులు ఉన్నారు".



16. ద్వీపకల్ప నదీవ్యవస్థ గురించి వివరించండి.

www.eenadupratibha.net

17. కింది పట్టికను పరిశీలించి విశ్లేషించండి.

భారత దేశంలో రైతులు, వాళ్లు సాగు చేసే భూములు			
రైతులు రకాలు	సాగుభూమి విస్తీర్ణం	రైతుల శాతం	సాగుభూమి శాతం
చిన్న రైతులు	2 హెక్టార్ల కంటే తక్కువ	87%	48%
మధ్య తరగతి, పెద్ద రైతులు	2 హెక్టార్ల కంటే ఎక్కువ	13%	52%

18. భారతదేశ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1. సింధూ నది
2. సాత్పుర పర్వతాలు
3. గండక్ నది
4. జైపుర్
5. కొంకణ్ తీరం
6. పూర్వాంచల్ పర్వతశ్రేణి

సమయం: 30 నిమిషాలు **పార్ట్ – B** మార్కులు: 20

సూచనలు:

1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2) ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానం ఎన్నుకుని దాన్ని సూచించే అక్షరాన్ని **(A, B, C, D)** బ్రాకెట్లలో పెద్ద అక్షరం **(Capital Letter)** లో రాయండి.

3) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

4) సమాధానాలు ప్రశ్నపత్రంలో రాయండి.

5) దిద్దిన, కొట్టివేసి రాసిన లేదా చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. **20 × 1 = 20**

1. రాంపురాం గ్రామం ఏ రాష్ట్రం లోనిది? ( )

A) పంజాబ్ B) హరియాణా C) ఉత్తర్‌ప్రదేశ్ D) బిహార్

2. ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీ ఏ ఉద్యమానికి నాయకత్వం వహించింది? ( )

A) సారా వ్యతిరేక ఉద్యమం

B) హిందీ వ్యతిరేక ఉద్యమం

C) భాషా రాష్ట్రాల వ్యతిరేక ఉద్యమం

D) మానవ హక్కుల ఉద్యమం

3. ఏ దేశం తన దేశ రైతులకు అధిక సబ్సిడీని అందిస్తోంది? ( )

A) భారతదేశం B) అమెరికా C) రష్యా D) బ్రిటన్

4. భ్రూణ హత్యలకు కారణం ( )

A) ఆడపిల్లలను ఎక్కువగా ఇష్టపడటం

B) ఆడపిల్లలు కావాలనుకోవడం

C) ఆడపిల్ల పుట్టలేదు అని

D) పైవేవీ కావు

www.eenadupratibha.net

5. ఆల్సేస్, లోరైన్ ప్రాంతాలను స్వాధీనం చేసుకున్న దేశం ( )

A) అమెరికా B) జపాన్ C) ఫ్రాన్స్ D) పైవేవి కావు

6. ప్రస్తుత లోక్‌సభ స్పీకర్ ఎవరు? ( )

A) విద్యాసాగర్ B) ఓం బిర్లా C) సురేష్ రెడ్డి D) శ్రీనివాస్ రెడ్డి

7. తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి ఎవరు ( )

A) ఎర్రబెల్లి దయాకర్ B) తారక రామారావు

C) హరీశ్‌రావు D) మహ్మద్ అలీ

8. మధ్యాహ్న భోజన పథకం అమలులో ముందున్న రాష్ట్రం ( )

A) తమిళనాడు B) తెలంగాణ C) కర్ణాటక D) మహారాష్ట్ర

9. నాసిక్ వద్ద జన్మించిన నది ( )

A) గంగా B) కృష్ణా C) కావేరి D) ఏదీకాదు

10. వలసల చట్టం చేసిన సంవత్సరం ( )

A) 1983 B) 1984 C) 1985 D) 1986

11. 'లూ' పవనాలు వీచే ప్రాంతం ( )

A) దక్షిణ మైదానం B) ఉత్తర మైదానం

C) ఆగ్నేయ మైదానం D) పశ్చిమ మైదానం

12. 1971లో ఏ దేశం తన దేశ మహిళలకు ఓటు హక్కు ప్రసాదించింది? ( )

A) స్విట్జర్లాండ్ B) జర్మనీ C) జపాన్ D) ఆస్ట్రేలియా

13. కిందివాటిని జతపరచండి. ( )

1) జాతీయ ఆహార భద్రత చట్టం ఎ) ప్రభుత్వం

2) కనీస మద్దతు ధర బి) బఫర్ నిల్వలు

3) భారత ఆహార సంస్థ సి) 2013లో

4) మధ్యాహ్న భోజన పథకం డి) దళితులు

A) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి B) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

C) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి D) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి.

14. 'పాతివ్రత్యం, రూపం, మాట, పని' సుగుణాలపై మహిళలు దృష్టి పెట్టాలి' అని పలికినవారు? ( )

A) జిన్‌పింగ్ B) చియాంగ్ కై షేక్

C) సన్ యెట్ సెన్ D) హోచిమిన్

15. 1947 నాటికి దేశంలో సంస్థానాల సంఖ్య ( )

A) 550 B) 540 C) 530 D) 520

16. తెలంగాణకు చెందని ప్రాంతీయ పార్టీని గుర్తించండి. ( )

A) టీఆర్ఎస్ B) టీడీపీ C) వైఎస్ఆర్‌సీపీ D) ఏదీకాదు

www.eenadupratibha.net

17. కిందివాటిలో సరైన జతను గుర్తించండి. ( )

A) మహారాష్ట్ర, గోవా - కొంకణ్ తీరం

B) ఆంధ్రప్రదేశ్ - కెనరా తీరం

C) కేరళ - సర్కారు తీరం

D) గుజరాత్ - మలబారు తీరం

18. కింది వాటిని కాలక్రమానుసారంగా అమర్చండి. ( )

a) రాజ్యాంగ సభకు ఎన్నికలు

b) భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం

c) రాజ్యాంగాన్ని అమలుపరచడం

d) మొదటి సాధారణ ఎన్నికలు

A) b, c, d, a B) c, a, d, b C) a, b, c, d D) b, d, c, a

19. కిందివాటిలో చల్లటి ప్రాంతం కాని దాన్ని గుర్తించండి. ( )

A) సిమ్లా B) డార్జిలింగ్ C) నైనిటాల్ D) ఏదీకాదు

20. కిందివాటిలో సరైన స్టేట్‌మెంట్‌ని ఎంపిక చేయండి. ( )

A) నర్మద, తపతి నదులు హిందూ మహాసముద్రంలో కలుస్తాయి.

B) ద్వీపకల్ప నదులకు ఉదాహరణ కావేరి, సింధూ నదులు.

C) గంగోత్రి, అలకనంద నదుల కలయిక గంగానది.

D) గోదావరి పంజాబ్ రాష్ట్రం నుంచి తెలంగాణలో ప్రవేశిస్తుంది.

www.eenadupratibha.net

TENTH CLASS MODEL PAPER - 5 (TS)

SUMMATIVE ASSESSMENT - 2 (2022 - 23)

SOCIAL STUDIES (Telugu Version)

Time: 3 Hrs. | **PART - A and B** | **Max.Marks: 80**

సూచనలు: 1) ప్రశ్నలను బాగా చదివి అర్థం చేసుకుని జవాబులు రాయాలి.

2) పార్ట్ – A లోని ప్రశ్నలకు సమాధానాలను మీకిచ్చిన జవాబు పత్రంలో రాయాలి.

3) ఇచ్చిన పటాన్ని పార్ట్ – A జవాబు పత్రానికి జతచేయండి.

4) పార్ట్ – B ని పార్ట్ – A జవాబు పత్రానికి జతచేయండి.

5) పార్ట్ – A లో I, II, III అనే మూడు విభాగాలు ఉంటాయి.

6) ప్రతి విభాగంలో ఇచ్చిన సూచనలను అనుసరించి సమాధానాలను స్పష్టంగా రాయండి.

సమయం: 2.30 గంటలు | పార్ట్ - A | మార్కులు: 60

విభాగం - I

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $6 \times 2 = 12$

ii) ప్రతి ప్రశ్నకు 3 – 4 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

1. సముద్ర తీరం ఉన్న రాష్ట్రాలెన్ని? అవి ఏవి?

2. 'గ్రీన్‌పీస్' సంస్థని ఎందుకోసం ఏర్పాటు చేశారు?

3. కనీస మద్దతు ధరను ప్రభుత్వం ఎందుకని ప్రకటిస్తుంది?

4. జనాభా నియంత్రణ కోరుతూ 'నినాదాలు' తయారు చేయండి.

5. నైపుణ్యం లేని కార్మికులు పనుల కోసం ఏ దేశాలకు వెళ్తున్నారు?

6. కింది పట్టికను పరిశీలించి a, b ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

సంఘటనలు	సంవత్సరం
మొదటి ప్రపంచయుద్ధం	1914 - 1918
వర్సైయిల్స్ సంధి	1919
నానాజాతి సమితి ఏర్పాటు	1920
ప్రపంచ ఆర్థికమాంద్యం	1929

a) వర్సైయిల్స్ సంధి ఏ యుద్ధం తర్వాత జరిగింది?

b) ప్రపంచ శాంతి కోసం 1920లో ఏర్పడిన సంస్థ?

www.eenadupratibha.net

విభాగం - II

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $6 \times 4 = 24$

ii) ప్రతి ప్రశ్నకు 5 – 6 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

7. పేరాను చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి.

"రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లను కల్పించడం, ఈ వర్గాలు తరతరాలుగా ఎదుర్కొన్న అన్యాయాలను అధిగమించటానికి, వారి ఓటు హక్కుకు సరైన అర్థాన్ని ఇవ్వడానికి కేవలం సమానత్వపు హక్కు ఇస్తే సరిపోదని రాజ్యాంగ నిర్మాతలు విశ్వసించారు".

8. గ్రామాల్లోని ప్రజల్లో పోషకాహార లోపం నివారణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

9. 'నోటా' విధానం తీసుకురావడానికి కారణం తెలపండి.

10. మిశ్రమ వ్యవసాయాన్ని నిర్వచించండి.

11. కింది పట్టికను పరిశీలించి విశ్లేషించండి.

సంఘటనలు	సంవత్సరాలు
హైదరాబాదు రాజ్యం భారత్‌లో విలీనం	1948
పెద్దమనుషుల ఒప్పందం	1956
హైదరాబాదు రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రంలో విలీనం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావం	1956
తెలంగాణ ఉద్యమం ప్రారంభం	1969

12. ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) ఆస్ట్రియా 2) జెనీవా 3) న్యూయార్క్ 4) నల్లసముద్రం

విభాగం - III

సూచనలు: i) ఏవైనా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $4 \times 6 = 24$

ii) ప్రతి ప్రశ్నకు 8 – 10 వాక్యాల్లో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 6 మార్కులు.

13. శీతోష్ణస్థితిలో వస్తున్న మార్పులకు మానవుడు కారణం అని ఎలా చెప్పగలవు?

14. ఎన్నికల్లో జరుగుతున్న అవకతవకలను నివారించేందుకు పలు సూచనలు చేయండి.

15. కింద ఇచ్చిన పేరాను చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి.

"భారతదేశమంతటా భూసంస్కరణలను మనస్ఫూర్తిగా అమలు చేయలేదు. జమీందారీ వ్యవస్థను రద్దు చేశారు కానీ, భూమిలేని వాళ్లకి భూ పంపిణీ జరగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ధనికులు, శక్తిమంతులు భూమిలోని అధిక భాగాలపై నియంత్రణ కొనసాగిస్తూనే ఉన్నారు. దళితులు ఇంకా భూమి లేనివారుగానే ఉన్నారు".

16. నగరాల్లో వలసలు పెరగడం వల్ల ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందుల్ని ఎదుర్కొంటోంది?

www.eenadupratibha.net

17. కింది గ్రాఫ్‌ని పరిశీలించి విశ్లేషించండి.



18. భారతదేశ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) అన్నైముడి 2) హిమాచల్ ప్రదేశ్ 3) తుంగభద్ర నది

4) గ్రేట్ నికోబార్ 5) కైలాస పర్వతం 6) పాక్ జలసంధి

సమయం: 30 నిమిషాలు **పార్ట్ – B** మార్కులు: 20

సూచనలు:

1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2) ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానం ఎన్నుకుని దాన్ని సూచించే అక్షరాన్ని (A/ B/ C/ D) బ్రాకెట్లలో పెద్ద అక్షరం (Capital Letter) లో రాయండి.

3) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

4) సమాధానాలు ప్రశ్నపత్రంలో రాయండి.

5) దిద్దిన, కొట్టివేసి రాసిన లేదా చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. **20 × 1 = 20**

1. మెట్రోపాలిటన్ నగరానికి ఉదాహరణ - ( )

A) నిజామాబాద్ B) కరీంనగర్ C) హైదరాబాద్ D) ఖమ్మం

2. పెర్ల్‌హార్బర్‌పై ఎవరు దాడి చేశారు? ( )

A) జర్మనీ B) జపాన్ C) ఇటలీ D) రష్యా

3. కిందివాటిలో చిరుధాన్యాన్ని గుర్తించండి. ( )

A) వరి B) గోధుమ C) చెరకు D) ఏదీకాదు

4. ప్రపంచ దేశాలన్నీ స్వేచ్ఛా వాణిజ్యం చేపట్టేలా చేసే సంస్థ ( )

A) UNO B) WHO C) ILO D) WTO

5. మన రాజ్యాంగం 1935 భారత ప్రభుత్వ చట్టానికి నకలు అని విమర్శించింది. ( )

A) ఎస్.సి.బెనర్జీ B) రంజన్ ఠాకుర్ C) హస్రత్ మెహని D) సేథ్

6. పంజాబ్ ప్రజల ఆందోళనకు కారణం ఏ నగరం? ( )

A) ఢిల్లీ B) అమృత్‌సర్ C) పటియాలా D) చండీగఢ్

www.eenadupratibha.net

7. ప్రస్తుత తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఎవరు? ( )

A) పోచారం శ్రీనివాస్‌రెడ్డి B) శ్రీనివాస్ గౌడ్ C) తలసాని శ్రీనివాస్ D) రాజయ్య

8. భారత విదేశాంగ శాఖ మంత్రి ఎవరు? ( )

A) జై శంకర్ B) అనురాగ్ ఠాకుర్ C) జ్యోతిరాదిత్య D) ధర్మేంద్ర ప్రదాన్

9. 2011 లెక్కల ప్రకారం మన దేశంలో గ్రామాల సంఖ్య - ( )

A) 6.4 లక్షలు B) 6.2 లక్షలు C) 6.3 లక్షలు D) 6.1 లక్షలు

10. కేరళలోని ఏ గ్రామానికి, కోకాకోలా కంపెనీకి మధ్య వివాదం చెలరేగింది? ( )

A) ఆలంపట్టి B) పెరుమట్టి C) తక్కిలి D) పల్లంచేడు

11. వ్యవస్థీకృత రంగంలోని సమస్య ( )

A) నిర్ణీత పనిగంటలు లేకపోవడం B) వేతనంతో కూడిన సెలవు లేకపోవడం

C) వైద్య సౌకర్యాలు అందకపోవడం D) ఏదీకాదు

12. నైజీరియాలో పర్యావరణం కోసం పోరాటం చేసినవారు? ( )

A) నంది అజికివే B) మకాలే C) కెన్ సారోవివా D) మావో

13. కిందివాటిని జతపరచండి. ( )

1) సైలెంట్ స్ప్రింగ్ ఎ) చిప్కో ఉద్యమం

2) పంజాబ్ బి) ఎండోసల్ఫాన్

3) కాసర్‌గడ్ సి) భూగర్భజలం తగ్గుదల

4) గఢ్వాల్ కొండలు డి) దోమల మందు వల్ల హాని

A) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ B) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

C) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి D) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

14. 1917 రష్యాలో విప్లవ సమయంలో జార్ ఎవరు? ( )

A) నికోలస్ - I B) నికోలస్ - II C) నికోలస్ - III D) నికోలస్ - IV

15. స్టాఫర్డ్ క్రిప్స్ రాయబారం భారత్‌కు వచ్చిన సంవత్సరం ( )

A) 1941 B) 1942 C) 1943 D) 1944

16. ఎన్నికలకు ఎన్ని గంటల ముందు ప్రచారం నిలిపివేస్తారు ( )

A) 42 B) 44 C) 46 D) 48

17. కింది వాటిని కాలక్రమానుసారంగా అమర్చండి. ( )

1) జై ఆంధ్ర ఉద్యమం

2) శ్రీ కృష్ణ కమిటీ ఏర్పాటు

3) తెలంగాణ ప్రకటన ఉపసంహరణ

4) కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష

A) 4, 3, 2, 1 B) 3, 4, 1, 2 C) 1, 4, 3, 2 D) 3, 2, 4, 1

www.eenadupratibha.net

18. కిందివాటిలో సరైన జతను గుర్తించండి. ( )

A) వసంతం - జ్యేష్ఠ - ఆషాఢం

B) గ్రీష్మం - శ్రావణం - భాద్రపదం

C) శిశిరం - చైత్రం - వైశాఖం

D) శరత్ - ఆశ్వయుజం - కార్తీకం

19. కోరల్ దీవులు అని వేటిని పిలుస్తారు. ( )

A) అండమాన్ B) నికోబార్ C) సుమిత్ర D) లక్షదీవులు

20. కిందివాటిలో సరైన స్టేట్‌మెంట్‌ని ఎంపిక చేయండి. ( )

A) హిమచల్ ప్రదేశ్‌లో పిల్లలు ఉత్సాహంగా బడికి రారు.

B) 10 ఏళ్ల వయసు ఉండి చదవడం, రాయడం వస్తే వారిని అక్షరాస్యులు అంటారు.

C) దేశంలో అత్యధిక అక్షరాస్యత ఉన్న రాష్ట్రం బిహార్

D) కుడంకుళం అణు ప్రాజెక్టును పర్యావరణవేత్తలు వ్యతిరేకించారు.

www.eenadupratibha.net

ఈ ప్రశ్నపత్రం, జవాబులను అందించినవారు...

గండె విశ్వప్రసాద్, సోషల్ టీచర్, ప్రజ్ఞా హైస్కూల్, బోధన్, నిజామాబాద్ జిల్లా.

TENTH CLASS